క్లుప్తంగా

అయ్యప్ప సన్నిధిలో నిత్య అన్నదానం


అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

అనంతగిరి: మండల కేంద్రంలోని కొండపై కొలువై ఉన్న అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదానం ఏడవ రోజు కూడా నిర్వహించినట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. ఆదివారం సుమారు రెండు వందల మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. మాలధారులకు నలభై ఎనిమిది రోజుల పాటు ఉచితంగా అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యరసాని రవి,గాదం శ్రీను గురుస్వామి, పాలిక శ్రీను, నల్లచర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మఠంపల్లి: మఠంపల్లిలోని జీఎస్‌రెడ్డి కాలనీలో ఇటీవల మృతిచెందిన నిరుపేద హుస్సేన్‌బీ కుటుంబానికి ఆదివారం కాంగ్రెస్ మండల నాయకులు ఆదూరి కిశోర్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గాదెలూర్తుమరెడ్డి, ఇమ్రాన్‌భాషా, సోహైల్ తదితరులున్నారు.

ఆయకట్టు భూములకు సాగు నీరందించాలి


మఠంపల్లిలో మాట్లాడుతున్న పాండునాయక్

మఠంపల్లి: మండలంలోని ఎస్ఎస్‌పీ పరిధిలోని ఆయకట్టు చివరి భూములకు సాగునీరందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యాపాండునాయక్ కోరారు. ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మండలంలో పంట చేతికొచ్చే దశలో సాగునీరందక పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మాళోతుబాలునాయక్, సయ్యద్‌రన్‌మియా, పాడిశెట్టిరాము తదితరులుఉన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా అశోక్‌యాదవ్

నూతనకల్ : మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పసుల అశోక్‌యాదవ్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో అశోక్‌యాదవ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యుజవన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి ఆదేశానుసారం మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, జటంగి గణేష్, సామ ఉపేందర్‌రెడ్డి, బంటు బద్రి, మట్టపల్లి సురేష్, తుంగతుర్తి విద్యాసాగర్, రేణుగుంట్ల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలను తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

తుంగతుర్తి : తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు గోదావరి జలాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండ రాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుమలగిరిలో సీఎం కేసీఆర్ సభ ఉండటంతో కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్నారు. ఆయనతో పాటు తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్, రవి, జయంత్, వంశీ ఉన్నారు.

బీఆర్ఎస్ అరాచక మూకల దాడిని ఖండిస్తున్నాం

మద్దిరాల : సామాన్య ప్రజలపై బీఆర్ఎస్ అరాచక మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కిషోర్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పథకాలపైన ప్రశ్నించిన సీపీఎం మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవితపై బీఆర్ఎస్ అరాచక మూకలు దాడి చేయడంతో ఆదివారం ఆమెను పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నించిన దళిత మహిళపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, కందాల శంకర్‌రెడ్డి, వీరబోయిన రవి, కల్లెపల్లి భాస్కర్, పాల్వాయి కవిత, దీకొండ ఉపేందర్, పోలోజు సైదులు, బద్దం వెంకట్‌రెడ్డి, కన్నె వీరయ్య, యల్లయ్య, నర్సయ్య, చంద్రయ్య, హనుమంతు, వెంకన్న, రంగయ్య, సోమయ్య, మల్లారెడ్డి, రాంమూర్తి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలి

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


గరిడేపల్లి : ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ


హుజూర్‌నగర్ : కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

గరిడేపల్లి: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ నివాసం వద్ద ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజల సొమ్ము దోచుకుంటూ దాచుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ ,మాజీ జెడ్పీటీసీతో పాటు పలువురు సర్పంచ్‌లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి పైడిమర్రి రంగనాథ్, అంజన్‌రెడ్డి, మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాంజిగౌడ్, కటకం రమేష్, ఎంపీటీసీలు బాల్దూరి సందీప్, పరమేష్, బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, బండ నర్సిరెడ్డి, గుర్రం జయమ్మ, యరగాని నాగన్న పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

నేరేడుచర్ల: హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమారెడ్డి తెలిపారు. ఆదివారం నేరేడుచర్లలో వివిధ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి స్వాగతించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య, జితేందర్‌రెడ్డి, నాయకులు కోటేశ్వర్‌రావు, పాండునాయక్, సురేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఖాదర్, నర్సిరెడ్డి, గోపాల్, యరగాని నాగన్న, మోతిలాల్, సుబ్బారావు ఉన్నారు.

ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

పాలకవీడు: పాలకవీడు మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన చెరువుతండా, సజ్జాపురం గ్రామ సర్పంచులు కృష్ణనాయక్, నర్సింహ, జాన్‌పహాడ్ ఎంపీటీసీ వెంకటినాయక్‌లు ఎంపీపీ భూక్యా గోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జితేందర్‌రెడ్డి, మండల నాయకులు మాళోత్ మోతీలాల్, బ్లాక్ ఉపాధ్యక్షులు తీగల శేషరెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు దేవరం ప్రభాకర్ రెడ్డితో పాటు దాదాపు 50 కుటుంబాల వారు ఆదివారం ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి నాయకులు గెల్లి రవి, కౌన్సిలర్లు సంపత్‌రెడ్డి, శ్రవణ్, రాజా, సతీష్, బాస్కర్ వీరారెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : మండల కేంద్రానికి చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి ఆదివారం రాత్రి నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి


మాట్లాడుతున్న పోషణబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీనివాసపురంలో ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పారుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల హామీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల నర్సింహ, నర్సింహాచారి, గోపరాజు, శశికళ, పూర్ణాహుతి, వెగల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి


కోదండరాంపురంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గరిడేపల్లి: ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని పోనుగోడు, కోదండరాంపురం, అప్పన్నపేట గ్రామాల్లో నిర్వహించిన కార్యకర్తలు సమన్వయ సమావేశంలో వారు మాట్లాడారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయాలన్నారు. ఆయా సమావేశాల్లో గుండు రామాంజీగౌడ్, పీసీసీ సభ్యులు పైడిమర్రి రంగనాథ్, రమేష్, కృష్ణప్రసాద్, సత్యనారాయణ, చాందిమియా, సందీప్, పరమేష్, నాగరాజు, శకుంతలరెడ్డి, జయమ్మ, శివనాయక్, చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు,సైదులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు కృషిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న గురవయ్య

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి గెలుపునకు కృషిచేయాలని ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య కోరారు. ఆదివారం హుజుర్ నగర్‌లోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన ఐఎన్‌టీయూసీ అనుబంధ పెట్టి విండర్స్, రెడీమేడ్ చిరు వ్యాపారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, ఉపాధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ, షేక్ జాన్ సైదా, ఓనత లలిత, సిరి అజయ్ కుమార్, షేక్ ఆబుదాబి, బుడిగ నాగమణి, సిరి సంజయ్, సిరి అరవింద్, ఎండీ రఫీ, మహావీర్, కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

హుజూర్‌నగర్ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా సీఎం కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. కార్మికులను మోసం చేసిన ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు సమావేశంలో కార్మిక సంఘ నాయకులు నాగయ్య, శ్రీను, నాగరాజు, రామ్ తులసి, సుశీల, పద్మ, గోపమ్మ, సైదమ్మ, నరసయ్య, రఘురాం, రమణ పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి


మాట్లాడుతున్న పిల్లుట్ల రఘు

హుజూర్‌నగర్‌రూరల్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కరక్కాయలగూడెం, బూరుగడ్డ మాచవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు కుక్కల వెంకన్న తదితరులు ఉన్నారు.

సీఎం అభ్యర్థిగా బీసీని ప్రకటించడం హర్షణీయం


అభివాదం చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : బీజేపీ సీఎం అభ్యర్థిగా బీసీని ప్రకటించడం హర్షణీయం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో నాయకత్వాన్ని బీసీలకు కేటాయించాలని వారు కోరారు. బీసీలకు ప్రత్యేక నిధులు కేటాయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు శ్రీనివాస్, రాంబాబు, గోవిందరావు, దీప, నరసింహచారి, డి రామరాజు, నాగేశ్వరరావు, బ్రహ్మచారి, సైదులు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

- కోదాడలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ


కోదాడలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ట్రాక్టర్లలో వస్తున్న మహిళలు


కళాకారులతో కలిసి నృత్యం చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్


సీఎం కేసీఆర్‌కు నమస్కరిస్తున్న కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు


సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామ కోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, కర్నాటి నాగేశ్వర్ రావు, కక్కిరేణి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలి


నేరేడుచర్ల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

నేరేడుచర్ల : హుజూర్‌నగర్‌లో ఈనెల 31న జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశ్వీరాద సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. ఆదివారం ఆయన స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత నాలుగేళ్లల్లో వేల కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, ప్రజలు తిరిగి బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సుముఖంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, నాయకులు కొణతం సత్యనారాయణరెడ్డి, మన్సూర్‌అలీ, యామిని వీరయ్య, వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆకారపువెంకటేశ్వర్లు, కొణతం ఆదిరెడ్డి, కౌన్సిలర్లు సాయి, బాషా, నాయకులు సైదులు, కళావతి, ఖైరూన్ తదితరులున్నారు.

కాంగ్రెస్, బీజేపీల మాటలు ప్రజలు నమ్మరు

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వేపలసింగారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పల్లె నాగిరెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరిషాకొండారెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు రాజమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకవీడులో..

పాలకవీడు: అభివృద్ధి, సంక్షేమపథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. అంజిరెడ్డి ఆధ్వర్యంలో చెరువుతండా గ్రామానికి చెందిన పలువురు ఆదివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, రవినాయక్, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారులకు అండగా ఉంటా

హుజూర్‌నగర్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం అడ్వకేట్ నగేష్ రాథోడ్, దొడ్డ నరసింహారావు, రేటోజు ఉమాకాంత్, శంబిరెడ్డి, చిలకరాసు అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్ష ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పీటీసీలు కొప్పుల సైదిరెడ్డి, జగన్ నాయక్, ఎన్‌డీసీఎంఎస్ మాజీ చైర్మన్ జేవీఆర్, మలిదశ ఉద్యమకారులు, శంబిరెడ్డి, రంగాచారి, లచ్చిరెడ్డి, హరి లక్ష్మణ్, పంగ శీను, మారయ్య, వి రాజేష్ పాల్గొన్నారు

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మఠంపల్లి మండలం మంచ్యాతండకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో సైదా, బాలాజీ, హుస్సేన్, సుధాకర్, బిచ్చా, బిక్యా, శంకర్, రామారావు, జేతు, బాలాజీ, సైదు, రమేష్, జామ, సక్కా,జాని, బాలు, సర్దార్ ఉన్నారు.

గరిడేపల్లి : బీఆర్ఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ శనివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆదివారం ఆయన తిరిగి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు తిరిగి సొంత గూటికి చేరినట్లు తెలిపారు.

మేళ్లచెరువు : కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బాణోతు బాబుతో పాటు హేమ్లాతండా సర్పంచ్, మాజీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ బాణోతు బుజ్జీతో పాటు 20కుటుంబాలకు చెందిన వారు ఆదివారం రాత్రి స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఉద్యమ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

నడిగూడెం : నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యమ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ నవీన్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కోదాడకు వచ్చిన సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా నవీన్‌ను నడిగూడెం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నవీన్ విలేకరులతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగాలు లేక యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు.

ఖోఖో పోటీలకు ఎంపిక


శ్రావ్య

సూర్యాపేట రూరల్ : నవంబర్ 14న మెదక్ జిల్లా తూప్రాన్‌లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ ఖోఖో టోర్నమెంట్‌కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలెంల విద్యార్థిని బొర్రాజు శ్రావ్య ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జెల్లా ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యాదాద్రి జిల్లా అనాజిపురం పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సెలక్షన్స్‌లో ఆమె పాల్గొని ఉమ్మడి నల్లగొండ జిల్లా టీమ్‌కు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

సంక్షేమ పథకాలు ప్రతి గడపనూ తాకాయి

- బీఆర్ఎస్ కోదాడ నియోజవకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి

కోదాడరూరల్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపనూ తాకాయని బీఆర్ఎస్ కోదాడ నియోజవకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభలో మాట్లాడారు. కోదాడ నియోజవకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ఎన్నికల్లో బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపునకు తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యారంటీ వారంటీ అంటూ తిరుగుతున్నారని, అప్పుడే ఐదారుగురు ముఖ్యమంత్రులు అంటూ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. గోదావరి జలాలను కోదాడ నియోజకవర్గానికి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి : హుజూర్‌నగర్‌లో ఈ నెల 31న జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు రాంసైదులు, ఎంపీటీసీ మెళ్లచెరువు వెంకటరమణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని పోనుగోడు గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంజి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం అని అన్నారు. సమావేశంలో సుందరి బసవయ్య, కటికం గోపయ్య, బత్తిని సైదులు, అనంతు కరుణాకర్, సత్తయ్య, అంజి, రాం మధు, అరవింద్, పంగ సందీప్, వీరబాబు, నాగరాజు, పరమేష్, వెంకన్న, వేణు, ప్రదీప్, పాల్గొన్నారు.

ఐకమత్యంతో హక్కులు సాధించుకోవాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఆర్ఎంపీ, పీఎంపీలు ఐకమత్యంతో హక్కులను సాధించుకోవాలని ఆ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం చింతలపాలెంలో మండల ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆ సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, మన్సూరు అలీ, రవిబాబు, శ్రీశైలం, శంషుద్దీన్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలకు మేలు

- రాష్ట్రాన్ని దోచుకుతిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు


అనంతగిరి : కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో ఉత్తమ్ పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు


మునగాల : విజయ సంకేతం చూపుతున్న పద్మావతి

అనంతగిరి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుందని మాజీ ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాలారం, పాలారం తండా, రంగయ్యగూడెంలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 120 కుటుంబాలు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని దోచుకుతిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచారు. ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని నిజాయితీపరులైన నాయకులను ఆసెంబ్లీకి పంపాలని కోరారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఖానాపురానికి చెందిన అలవాల వినయ్ కుటుంబాన్ని ఉత్తమ్ పద్మావతి పరామర్శించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కుశ్రీనివాసరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుసుకుల గోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబు నాయక్, జొన్నలగడ్డ కోటేశ్వరావు, వంగవేటి రామరవు, గరిణే కోటేశ్వరరావు, జెడ్పీటీసీ కొణతం ఉమా, స్వరూపరెడ్డి, రామకోటయ్య పాల్గొన్నారు.

పథకాలను అమలు చేస్తాం

చిలుకూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. మండలంలోని బేతవోలు గ్రామంలో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారీటీతో గెలిపించాలని పద్మావతి కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మునగాల: మండలంలోని ఆకుపాములలో ఆదివారం బీసీ వర్గానికి చెందిన 30మంది యువకులు వివిధ పార్టీల నుంచి ఉత్తమ్ పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు విలాసకవి రామరాజు, రమేష్ రాజు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి గోపి, పోలంపల్లి అశోక్, వీరేంద్రగౌడ్, కేసగాని రమేష్ పాల్గొన్నారు.